పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 15 : పట్టణ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ కె.నరసింహ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించి ఫిర్యాదుల నిర్వహణ తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఫిర్యాదుదారులతో గౌరవంగా, మర్యాదగా నడుచుకొని, పోలీసుల సేవలపై నమ్మకం కలిగేలా త్వరితగతిన ప్రాథమిక దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు భరోసా కల్పించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు నిర్వహణ, వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించారు. సీసీ కెమెరా కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించారు. అలవాటుగా నేరాలకు పాల్పడే వారు, సమస్యలు సృష్టించే వారిపై నిఘా ఉంచాలని సూచించారు. జిల్లా కేంద్రంలో పెరుగుతున్న రద్దీ దృష్ట్యా పోలీసు శాఖ వేగంగా పని చేయాలని సూచించారు. రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తుల కదలికలను గమనించాలన్నారు. జాతీయ రహదారి వెంట ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపితే ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసు చేయాలని ఆదేశించారు. ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, ఎస్ఐలు ఆంజనేయులు, సైదులు, ప్రవీణ్, ఏడుకొండలు ఉన్నారు.

రైతుబంధు ఇవ్వాలి : సీపీఐ

మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు

గరిడేపల్లి, ఏప్రిల్ 15 : అన్నదాతలకు రైతుబంధు మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. రైతుల విషయంలో ప్రభుత్వం చెప్పేదొకటి, చేసేదొకటిలా ఉందన్నారు. రుణమాఫీ రైతులందరికీ చేస్తామని చెప్పి కొందరికి మాత్రమే చేసి పూర్తయిందని ప్రచారం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకట్‌రెడ్డి, పోకల ఆంజనేయులు, షేక్ నబీసాహెబ్, ఈద సైదులు, పీర్ సాహెబ్, పోకల నర్సింహారావు, పంగ సైదయ్య, కాశయ్య, కాశయ్య, తిరపతయ్య, లింగరాజు, కోటయ్య, పెంటయ్య తదితరులున్నారు.

అందాల పోటీలను రద్దు చేయాలి : పీఓడబ్ల్యూ

సమావేశంలో మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి నర్సక్క

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 15 : రాష్ట్రంలో మే 7నుంచి జరిగే అందాల పోటీలను రద్దు చేయాలని పీఓడబ్ల్యూ, పీవైఎల్, పీడీఎస్‌యూ జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు మంగళవారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య మాట్లాడారు. 2024లోనే మిస్ వరల్డ్ పోటీలు ముంబైలో జరిగాయని, మళ్లీ 2025లో ఆ పోటీలను తెలంగాణలో నిర్వహించడం కోసం దుబాయ్‌తో పోటీ పడి అవకాశం దక్కించుకున్నారంటే రాష్ట్రాన్ని బహుళ జాతి కంపెనీలకు తాకట్టు పెట్టినట్లేనని విమర్శించారు. ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం.. 15నెలల కాలంలోనే రూ.1.71లక్షల కోట్ల అప్పు చేసిందని ఆరోపించారు. లక్షా 71వేల కోట్ల అప్పు చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు బండి రవి, రామలింగమ్మ, సుజాత, జయసుధ, ఉపేంద్ర, దీనక్క, రమేశ్, ప్రవీణ్, రాజు ఉన్నారు.

దొడ్డి కొమురయ్యపై సినిమా అభినందనీయం : రామ్మూర్తి యాదవ్

భీంరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 15 : దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సినిమా నిర్మించడం అభినందనీయమని వైద్యుడు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు అన్నారు. దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర చిత్ర నిర్మాణంలో భాగంగా మంగళవారం చిత్ర యూనిట్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి భీంరెడ్డి నర్సింహారెడ్డి విగ్రహం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించి, భీంరెడ్డికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సినిమా డైరెక్టర్ సేనాపతి, ప్రజా సంఘాల నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, చల్లమల్ల నర్సింహ, భూపతి నారాయణ, మల్లు నాగార్జున్ రెడ్డి, కొత్తపల్లి శివకుమార్, ముల్కలపల్లి రాములు, తప్పెట్ల శ్రీరాములు, జె.నరసింహారావు, వజ్జ వీరయ్య, కోడి సైదులు, కోడి లింగయ్య, బయ్య మల్లికార్జున్, మన్నె యాదగిరి ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు వంట సామగ్రి పంపిణీ

వంటసామగ్రి అందిస్తున్న ఎంఈఓ ఛత్రూనాయక్

గరిడేపల్లి, ఏప్రిల్ 15 : మండలంలోని 37 ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం నుంచి వంట సామగ్రి మంజూరు కాగా మంగళవారం పంపిణీ చేసినట్లు ఎంఈఓ ఛత్రూనాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన పాత్రలు పూర్తిగా చెడిపోయినందున కొత్తవి అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం సువర్ణ, కనకయ్య, నర్సకుమారి, నాగమణి, ప్రసన్నకుమారి, నాగమణి, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, బాలసైదిరెడ్డి, సైదులు, గోవిందు, రాజారావు, పాపయ్య, రవినాయక్, కృష్ణయ్య, వీరబాబు, సీఆర్పీలు పాల్గొన్నారు.

పల్లె దవాఖానకు విరాళం

కోదాడ రూరల్, ఏప్రిల్ 15 : మండల పరిధిలోరి నల్లబండగూడెం, మంగళితండా పల్లె దవఖానాలకు చిమిర్యాలకు చెందిన మిడ్‌వెస్ట్ లిమిటెడ్ గ్రానెట్స్ కంపెనీ ఆధ్వర్యంలో రూ.1.50 లక్షల విలువ గల మెడికల్ పరికరాలను మంగళవారం సిబ్బందికి అందించారు. కార్యక్రమంలో మిడ్‌వెస్ట్ లిమిటెడ్ డీజీఎం చెంగల్‌రాయల్, ఎస్ఏఓ శ్రీనివాస్, హెచ్ఆర్ తరుణ్, మేనేజర్ అరుణ్, నాగరాజు, కార్యదర్శి పొరళ్ల అరుణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

LOST
I, TALAKOLA SRIDHAR REDDY, S/o Talakola Shankar Reddy, R/o. Plot No.58, Thirumala Nagar, Almasguda, Balapur, Badangpet, R.R. Dist., T.G. I have Lost my original Registered Sale Deed Doc. No. 450/2017, While I taking Xerox at BTS Road, Nalgonda on 10.03.2025. If anyone found please contact: 9393949435.

పేరు మార్పు
దర్శనాల నరేందర్, S/o.దర్శనాల యాదగిరి, నా కుమారుడు అయిన రియాన్ వయస్సు 10 సం॥లు, H.No.2-89, చిర్రగూడూరు (గ్రా॥) అడ్డగూడూరు (మం) యాదాద్రి భువనగిరి (జిల్లా), నేను నా కుమారుడి పేరు దర్శనాల అర్జున్‌గా మార్పు చేయడమైనదని గమనించగరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలుపులే : 9182777638

భూ భారతిపై అవగాహన కల్పించాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, ఏప్రిల్ 15 : భూ భారతి రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం భూ భారతి రెవెన్యూ చట్టంపై తాసీల్దార్లు, రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి 30 వరకు భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించేందుకు షెడ్యూల్ తయారు చేయాలని తాసీల్దార్లను ఆదేశించారు. రాష్ట్రంలో భూ భారతి చట్టాన్ని బీఆర్ అంబేద్కర్ జయంతి రోజు నుంచి మొదలు పెట్టినట్లు చెప్పారు. రెవెన్యూ సిబ్బందికి ఈ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రెవెన్యూ సిబ్బంది ప్రతి రోజు 30 నిమిషాల పాటు భూ భారతి పోర్టల్‌లో విషయాలను పరిశీలించాలని సూచించారు. ప్రతి తాసీల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు అందించాలన్నారు. రెవెన్యూ సమస్యలపై సమగ్ర నోట్స్ తయారు చేయాలన్నారు. నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామా చేయాలని సూచించారు. ఈ నూతన రెవెన్యూ చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా ములుగు, ఖమ్మం, నారాయణపేట, కామారెడ్డి జిల్లాలో ఒక్కో మండలాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిగణలోకి తీసుకొని ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ రావు, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏఓ సుదర్శన్‌రెడ్డి, వివిధ మండలాల తాసీల్దారు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి : చంద్రకళ

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మానిటరింగ్ ఆఫీసర్ చంద్రకళ

అనంతగిరి, ఏప్రిల్ 15 : ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని మండల మానిటరింగ్ అధికారి చంద్రకళ అన్నారు. మండలంలోని వాయిలసింగవరంలో పీఎసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించి మాట్లాడారు. సన్నరకం ధాన్యాన్ని ఎండబెట్టి తూర్పాల వేసి కాంటా వేయాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా పట్టాలు కప్పాలని, రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రం వద్ద మంచినీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ కూడా పొందాలని, మధ్య దళారులను ఆశ్రయించొద్దని ఆమె సూచించారు. ఆమె వెంట కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి మోతుకూరి రాజారావు, రైతులు కొల్లు సుబ్బారావు, గద్దె శివరావు, బచ్చలకూర నాగేశ్వర్‌రావు, మోహన్‌రావు పాల్గొన్నారు.

తేమ శాతం తక్కువగా ఉండేలా చూసుకోవాలి : ఏపీఎం

నూతనకల్ : రైతులు 18 శాతం తేమతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని ఏపీఎం రమణాకర్ అన్నారు. మండల పరిధిలోని గుండ్లశింగారం, యడవెల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు.

ప్రాథమిక పాఠశాల విద్యార్థులను జడ్పీలో చేర్పించాలి

• ఎంఈఓ సలీమ్ షరీఫ్

హరిజనవాడ బడిబాటలో ఎంఈఓ సలీమ్ షరీఫ్

కోదాడర రూరల్, ఏప్రిల్ 15 : ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను కోదాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో చేర్పించేందుకు హెచ్ఎం, ఉపాధ్యాయులు సహకరించాలని ఎంఈఓ ఎండీ సలీమ్ షరీఫ్ అన్నారు. పట్టణ పరిధిలో గల అంబేద్కర్‌నగర్‌లోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న వివిధ సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో పీఎస్ హెచ్ఎం చిగురుపాటి శ్రీనివాస్‌రావు, డి.మార్కండేయులు, ఉపాధ్యాయులు ఎల్ దేవరాజ్, ఎస్‌కే ఖాజామియా, కె.రామకృష్ణ, బడుగుల సైదులు, శ్రీలత, టి.సైదిరెడ్డి, వై సైదులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య : హెచ్ఎం సైదులు

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని హెచ్ఎం ఉల్లెందుల సైదులు అన్నారు. మండల పరిధిలోని కోమటిపల్లిలో మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం ఇంటింటికీ తిరిగారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సృజన, ఏఏపీసీ చైర్మన్ సమీన, మాజీ సర్పంచ్ నర్సయ్య, అంగన్వాడీ టీచర్లు, శివరంజని, మమత పాల్గొన్నారు.

సంక్షేమ చట్ట నిబంధనలు ఒకే పద్ధతిలో ఉండాలి

• బీఓసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్

దొండపాడులో మమహాభలో మట్లాడుతున్న ప్రవీణ్ కుమార్

చింతలపాలెం, ఏప్రిల్ 15 : సంక్షేమ చట్టంలో ప్రస్తుతం ఉన్న నిబంధనలు ఆయా రాష్ట్రాలకు అనుకూలంగా మార్చులు చేస్తున్నారని దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో ఉండాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని దొండపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 21, 22 తేదీల్లో హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ భవన నిర్మాణ కార్మికుల జెండాను మారుడి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్‌రావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్తేల నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు లతీఫ్, కోశాధికారి సారెడ్డి రాఘవరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి చింతిరాల రవి పాల్గొన్నారు.

కోదాడ వాసికి జాతీయ సేవా రత్న పురస్కారం

రమేశ్‌కు జాతీయ సేవారత్నం అవార్డు అందిస్తున్న సంస్థ సభ్యులు

కోదాడ రూరల్, ఏప్రిల్ 15 : పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త గుండెపంగు రమేశ్ సేవలను గుర్తించిన ఆంధ్రా రాష్ట్రం కోనసీమ జిల్లా కొత్తపేటలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో రమేశ్‌కు జాతీయ సేవారత్న పురస్కార్నా అందించింది. ఈ సందర్భంగా బహుజన, దళిత సేవా సంఘాలు, యువజన సంఘాల నాయకులు, సభ్యులు ఆయనను అభినందించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

గరిడేపల్లి, ఏప్రిల్ 15 : మండలంలోని గడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1982-83విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం నాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి : హెచ్ఎం వెంకన్న

నూతనకల్, ఏప్రిల్ 15 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదువుకోవాలని ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వాంకుడోతు వెంకన్ననాయక్ అన్నారు. మండల పరిధిలోని జాల్ తండా, సోమ్లాతండా, బక్క హేమ్లాతండా, టీక్యాతండా ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం కట్టంగూర్ తాసీల్దార్ ప్రసాద్‌నాయక్ సాయంతో తెలంగాణ బంజార ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో పెన్నులు, ప్యాడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణానాయక్, మూడ శంకర్‌నాయక్, హెచ్ఎంలు గుణగంటి శ్రీనివాస్, సామ ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు ఉన్నారు.

ఈనెల 17న అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం

హుజూర్‌నగర్, ఏప్రిల్ 15 : ఈనెల 17న హుజూర్‌నగర్‌కు నూతనంగా మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును సూర్యాపేట జిల్లా పోర్టు పోలియో జడ్జి రాధారాణి వర్చువల్‌గా ప్రారంభించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రాంరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయవాదులు, సిబ్బంది హాజరు కావాలని కోరారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి : బసవయ్య

మేళ్లచెర్వు, ఏప్రిల్ 15 : వరంగల్‌లో ఈ నెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల్యాక్షుడు సూరిశెట్టి బసవయ్య పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రామాపురం గ్రామంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సభకు కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. ఆయన వెంట గ్రామశాఖ అధ్యక్షుడు కొట్టె నరసింహారావు ఉన్నారు.

మట్టపల్లి క్షేత్రంలో విక్రయాలకు 19న వేలం

మఠంపల్లి, ఏప్రిల్ 15 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో 19వ తేదీన శనివారం మధ్యాహ్నం 2 గంటలకు కిరాణా జనరల్ ఫ్యాన్సీ సామగ్రి అమ్మకోవడానికి బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు టెండర్ షెడ్యూల్ ధర రూ.వెయ్యి చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

వ్యవసాయ మార్కెట్‌కు 23,041 బస్తాల ధాన్యం

తిరుమలగిరి, ఏప్రిల్ 15 : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు వరి ధాన్యం పొటెత్తుతున్నది. మంగళవారం ఐఆర్ 64 రకం వరి ధాన్యం 19,690 బస్తాలు రాగా గరిష్ట ధర క్వింటాకు రూ.1,915, కనిష్టం 1,639 పలికింది. అదే విధంగా ఆర్ఎన్ఆర్ రకం 1,226 బస్తాలు రాగా గరిష్ట ధర క్వింటాకు రూ. 1,966, కనిష్టం 1820 పలికింది. మొక్కజోన్నలు 2083 బస్తాలు వచ్చాయి. క్వింటాకు గరిష్టం 2240, కనిష్టం 1,832 పలికింది. రైతులు నాణ్యమైన వరి ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని కార్యదర్శి శివ కోరారు.

ఔషధ బ్యాంకుకు విరాళం

కోదాడ రూరల్, ఏప్రిల్ 15 : పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో నిర్వహిస్తున్న ఔషధ బ్యాంకుకు విశ్రాత ఎంఈఓ మీసా అంజయ్య మంగళవారం రూ.5వేల విలువైన మందులు అందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య రాజు, చంద్రకళ, సాగర్, పశు పోషకులు, రైతులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

గరిడేపల్లి, ఏప్రిల్ 15 : మండల పరిధిలోని గారకుంటతండాలో హెచ్ఎన్ఎస్ బ్రదర్స్ లయన్స్‌క్లబ్ సహకారంతో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 110మందికి ఉచిత పరీక్షలు చేసి 36 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని లయన్స్‌క్లబ్ దవాఖానకు తరలించారు. కార్యక్రమంలో ఆప్తమాలిస్టులు బంగారు స్వామి, క్యాంప్ ఆర్గనైజర్ బాణాల వీరేంద్రచారి, ట్రస్టు సభ్యులు, నిర్వాహకులు గుగులోతు నరేందర్‌నాయక్, బచ్చల కూరి కోటయ్య, బాణోతు రవీందర్, వెంకట్రాంనాయక్, రవి, చిన్ని ఉన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఏసుపాదం

కోదాడటౌన్, ఏప్రిల్ 15 : సమాచార హక్కు చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలని ఆ సమాచార హక్కు వికాస సమితి కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు పగిడిపల్లి ఏసుపాదం అన్నారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో మంగళవారం సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎరమాద కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేకూరి శివ, ఉపాధ్యక్షుడు షేక్ అహ్మద్, కోదాడ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎండీ మజాహర్, సభ్యులు, చందోలు జగదీశ్, శ్రీరంగం, లక్ష్మణ్, ఎండీ ముబీబ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : వెలిశాలలో వెంకటమ్మకు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కిశోర్, భిక్షమయ్యగౌడ్

యాదవరెడ్డికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

తిరుమలగిరి, ఏప్రిల్ 15 : మండల పరిధిలోని వెలిశాల గ్రామానికి చెందిన కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి తల్లి వెంకటమ్మ ఇటీవల మృతి చెందారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మంగళవారం ఆమె చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు కిశోర్‌కుమార్, బూడిద భిక్షమయ్య, పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రాములకు మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ నివాళి

రాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడ రూరల్, ఏప్రిల్ 15 : మండల పరిధి దోరకుంట గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు జాల రాములు ఇటీవల మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మంగళవారం మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను గోదార్చారు. వీరి వెంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ ముత్తవరపు రమేవ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి వీరబాబు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఉపాధి హామీ కూలీలు జాగ్రత్త వహించాలి

• జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష

హాజర్ పట్టికను పరిశీలిస్తున్న జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష

మునగాల, ఏప్రిల్ 15 : వేసవిలో రోజు రోజుకూ పెరుగుతున్న ఎండల దృష్ట్యా ఉపాధి కూలీలు జాగ్రత్త వహించాలని జడ్పీ డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి శిరీష అన్నారు. మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో మంగళవారం ఉపాధి కూలీలు చేస్తున్న పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. పని ప్రదేశంలో మంచి నీళ్లు, టెంటు, ఓఆర్ఎస్ ప్యాకిట్లు ఉండాలని ఆదేశించారు. అనంతరం రేపాల గ్రామంలో ఉన్న నర్సరీని పరిశీలించి మొక్కలు ఏపుగా పెరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేశ్ దీన్ దయాల్, ఏపీఓ శైలజ, కార్యదర్శి బ్రహ్మరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్స్ కల్యాణి, సావిత్రి, సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

వేగ నియంత్రణకు చర్యలు : ఎస్ఐ లక్ష్మీ నారాయణ

రహదారిని పరిశీలిస్తున్న ఎస్ఐ లక్ష్మీ నారాయణ

పాలకవీడు, ఏప్రిల్ 15 : మండల కేంద్రంతో పాటు జాన్‌పహాడ్- నేరేడుచర్ల రహదారిపై వాహనాల ప్రమాదాలు, వేగ నియంత్రణకు చర్యలు చేపట్టనున్నట్లు ఎస్ఐ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే మండల కేంద్రంలోని చౌరస్తాలో, జాన్‌పహాడ్- నేరేడుచర్ల రహదారిపై ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించాలమని, ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వేగ నియంత్రణకు అవసరమైన చోట స్పీడ